విద్యుత్ సమస్యల పరిష్కారానికే 'వేదిక' ఏర్పాటు

• సీజీఆర్ఎఫ్-2 చైర్మన్ ఎరుకల నారాయణ

దస్తురాబాద్,సెప్టెంబర్10 : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికే విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను నిర్వహించినట్లు సీజీఆర్ఎఫ్-2 చైర్మన్ ఎరుకల నారాయణ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం తెలంగాణ ఉత్తర ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో సీజీఆర్ఎఫ్-2 విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు.ఈ సందర్భంగా ఖానాపూర్ డివిజన్లోని దస్తురాబాద్ మండలంతో పాటు, మమడ,పెంబి, కడెం మండలంలోని రైతులు, వినియోగదారులు హాజరై తమ తమ సమస్యలపై ఫిర్యాదు చేయగా సీజీఆర్ఎఫ్-2 చైర్మన్ ఎరుకల నారాయణతో పాటు, అధికారులు ఫిర్యాదులను స్వీకరించారు. విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో 5 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. రైతులు, వినియోగదారులు ఆఫ్లైన్తో పాటు, ఆన్లైన్లో కూడా ఫిర్యాదు చేయవచ్చు అని సూచించారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు, ఏవైనా సమస్యలు ఏర్పడితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారాన్ని అందించాలని సూచించారు. విద్యుత్ పొదుపుగా వాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమానికి సీజీఆర్ఎఫ్ మెంబర్ టెక్నికల్ రామకృష్ణ,సభ్యులు కిషన్,రాజా గౌడ్, డీఈ నాగరాజు, ఏడీఏ లక్ష్మణ్ నాయక్, ఏఈ శ్రీనివాస్, ఖానాపూర్ డివిజన్లోని అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

• నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ • పాట్టపెల్లి(కె) గ్రామంలో పర్యటన

గ్రామస్తులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

లక్ష్మణచాంద, సెప్టెంబర్ 10 : పల్లెల్లో ఈగలు, దోమలు వ్యాప్తిచెందకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పొట్టపెల్లి(కె) గ్రామ పంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైడేను నిర్వహించాలని , బయోటిక్ స్ప్రే, బ్లీచింగ్ పౌడర్ను పిచికారి చేయాలని సూచించారు. దివ్యాంగుల కోసం ఈ నెల 12న నిర్వహించే దివ్యాంగుల పరికరాల పంపిణీ కార్యక్రమానికి అర్హులైన వారు హాజరుకావాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో రాధిక, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గణేశ్ ఆలయంలో కలెక్టర్ పూజలు

ఆలయంలో పూజలు చేస్తున్న కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, సెప్టెంబర్10: రిమ్స్ సమీపంలోని గణేశ్ ఆలయంలో మంగళవారం కలెక్టర్ రాజర్షి షా ప్రత్యేక పూజలు చేశారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ శ్యామలదేవి, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, డీబీసీడీవో రాజలింగు, నాయకులు, తదితరులు ఉన్నారు.

బాసర ట్రిపుల్ ఐటీలో రెగ్యులర్ వైస్ ఛాన్స్లర్ను నియమించాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 10 : బాసర ట్రిపుల్ ఐటీలో రెగ్యులర్ వైస్ చాన్స్లర్ను నియమించాలని పీడీఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గణేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్నవంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న వైస్ ఛాన్స్లర్ను తొలగించాలని రెగ్యులర్ వైస్ ఛాన్సలర్లు నియమించాలన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్ షిప్ తక్షణమే విడుదల చేయాలన్నారు. హాస్టల్లో మిస్ చార్జీలు పెంచాలని పేర్కొన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆందోళన కార్యక్రమం చేపడతారని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎర్రాజీ హరీశ్, జిల్లా నాయకులు కనక ప్రథమేశ్, జిల్లా నాయకులు పీవైఎల్ జిల్లా నాయకులు మెస్రం మారుతి పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

జైనథ్, సెప్టెంబర్ 10 : మండలంలోని బహదూర్పూర్, ఆనంద్పూర్ గ్రామంలో గణపతి మండపం పక్కన పేకాడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ వీ.పురుషోత్తం తన సిబ్బందితో కలిసి దాడి చేయగా పేకాడుతున్న చంద్రకాంత్, షబ్బీర్, శ్రీనివాస్, మెయినొద్దీన్, రెహమాన్(పరారీ)లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 52 పేక ముక్కలు, నగదు రూ.10,030 సీజ్ చేస్తామని తెలిపారు. ఏ గణపతి మండపాల్లో అసాంఘిక కార్యక్రమాలు చేపట్టవద్దని, మండలంలో ఎక్కడ పేకాట, మట్కా, గుట్కా, గంజాయి వంటి అసాంఘిక కార్యక్రమాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారిపై ఉక్కుపాదం మోపాలని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి, జైనథ్ సీఐ డీ సాయినాథ్ తెలిపారు. జైనథ్ ఎస్ఐ, సిబ్బంది శ్రీనివాస్, కైలాష్ను అభినందించారు. మండలంలో ఎక్కడైనా పేకాట, మట్కా, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నట్లయితే జైనథ్ సీఐ 8712659916, ఎస్ఐ 8712659929 నంబర్లకు సమాచారం ఇవ్వాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

ముగిసిన విశ్వకర్మ యోజన శిక్షణ

నాయీబ్రాహ్మణులకు నైపుణ్యంపై శిక్షణ ఇస్తున్న శిక్షకురాలు కాంబ్లే వర్ష

ఎదులాపురం,సెప్టెంబర్ 10 : పట్టణంలోని భాగ్యనగర్లోని సెడ్స్ స్వచ్ఛంద సంస్థ, జన శిక్షణ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వకర్మయోజనకు సంబంధించిన నాయీబ్రాహ్మణులకు ఇస్తున్న శిక్షణ మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా జన శిక్షణ్ సంస్థ చైర్మన్ శామల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వృత్తి ఆధారిత వారి కోసం ప్రవేశ పెట్టిన విశ్వకర్మయోజన పథకంలో భాగంగా ఐదు రోజుల నుంచి 35 మంది నాయీబ్రాహ్మణులకు శిక్షకురాలు కాంబ్లే వర్షతో నైపుణ్యం శిక్షణ కల్పిస్తున్నామన్నారు. శిక్షణ పొందిన వారికి రోజువారి భత్యం రూ.320, రూ.500 ఇస్తున్నామని తెలిపారు. రవాణా చార్జీలకు రూ.1000 ఇస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్, రూ.15వేలతో కూడిన పనిముట్ల కిట్ను నేరుగా వారికి వస్తుందన్నారు. అనంతరం బ్యాంక్ద్వారా రూ.లక్ష రుణం రూ.5 శాతం వడ్డీతో రుణం చెల్లిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలో మరో బ్యాచ్ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సురేందర్, నాయీబ్రాహ్మణులు ఉన్నారు.

గుప్త నిధుల కోసం తవ్వకాలు

గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపిన ప్రదేశం

బేల, సెప్టెంబర్ 10 : ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని శంషాబాద్ గ్రామ శివారులో గల అంకత్ వెంకటేశ్, అంకత్ ఇస్తారీ వ్యవసాయ క్షేత్రంలో గుప్త నిధుల కోసం చేసిన తవ్వకాలు కలకలం సృష్టించాయి. మంగళవారం ఉదయం వెంకటేశ్, ఇస్తారీలు శంషాబాద్ గ్రామ శివారులో వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. అక్కడ ఈ తవ్వకాలను చూసి ఎవరినైనా చంపి పూడ్చారా? లేక గుప్త నిధుల కోసం ఎవరైనా తవ్వకాలు జరిపారా? అని భయాందోళన చెందారు. విషయాన్ని స్థానిక పోలీసులకు అందించగా.. అక్కడ ఉన్న గుంతను జేసీబీ సాయంతో తవ్వారు. ఇందులో ఏమి వెళ్లకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఎదులాపురం, సెప్టెంబర్ 10: మొబైల్ ఐసీటీసీ కౌన్సెలర్ పోస్టుల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆదిలాబాద్ డీఎంహెచ్వో కృష్ణ తెలిపారు. సైకాలజీ, సోషల్ వర్క్, సోషియాలజీ, ఆంత్రోపాలజీ, హ్యూమన్ డెవలప్మెంట్, నర్సింగ్లో గ్రాడ్యుయేట్, నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్ కింద కౌన్సెలింగ్ విద్యలో మూడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని పేర్కొన్నారు. దరఖాస్తు పత్రాలను ఈ నెల 13 వరకు కుష్టు నివారణ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

మాజీ మంత్రి పూజలు

పిల్లలతో మాజీ మంత్రి జోగు రామన్న

ఎదులాపురం, సెప్టెంబర్ 10: మావలలోని చాంపియన్ గణేశ్ మండపం వద్ద మాజీ మంత్రి జోగు రామన్న మంగళవారం పూజలు చేశారు. అనంతరం పిల్లలతో కలిసి ఫొటో దిగారు. ఈ కార్యక్రమంలో గణేశ్ మండలి చాంపియన్ అధ్యక్షుడు కరణం రిత్విక్, సభ్యులు సుదీప్వర్ధన్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తి దాయకం

• ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఉట్నూర్ రూరల్, సెప్టెంబర్ 10: వీరనారీ చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఎన్టీఆర్ చౌరస్తాలో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ 39 వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జీవితం సమాజానికి ఆదర్శమని తెలిపారు. ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం రజక సంఘం సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమలో మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, రజక సంఘం డివిజన్ అధ్యక్షుడు మరికంటి నారాయణ, నేదునూరి అశోక్, సీపతి లింగగౌడ్, గంట విజయ్, గొల్లపెల్లి శ్రీనివాస్, కాల్వ రవి, కొండేరి రమేశ్, ఆరిపెల్లి రాజారాం, గోపి, దుర్గయ్య, తదితరులున్నారు.

ఉరి తీసేంత వరకు పోరాడుతాం

ఎదులాపురం, సెప్టెంబర్ 10: జైనూర్ ఘటన నిందితుడిని వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి ఉరి తీయాలని వీటీడీఏ చైర్మన్ ఆత్రం పరశురాం డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కుమ్ర రాజు పటేల్, మెస్రం పరమేశ్వర్, సిడాం లక్ష్మణ్, జంగుబాపు, రాంచందర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఉపకార వేతన కోసం దరఖాస్తు చేసుకోవాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 10: పోస్టుమెట్రిక్ ఉపకార వేతనానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాలాభివృద్ధి అధికారి భగత్ సునితాకుమారి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులు విద్యార్థులు ఉపకార వేతనాల మంజూరు నిమిత్తం ఈ పాస్ ఆన్లైన్లో రినివల్, ఫ్రెష్ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. డిసెంబర్ 31వ తేదీలోగా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.

పసికందును అమ్మిన కన్నతల్లి

ఖానాపూర్ టౌన్, సెప్టెంబర్ 10: ఓ తల్లి నవమాసాలు మోసి బిడ్డను కన్నది. ఆ తర్వాత పసికందును దారుణంగా అమ్మేసింది. ఖానాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖానాపూర్లోని విద్యానగర్ కాలనీకి చెందిన ఆత్రం పద్మ అను తన కూతురు ఆత్రం అనిత 21 రోజుల కుమారుడు తప్పిపోయాడని ఫిర్యాదు చేశారు. దీంతో డిస్టిక్ చైల్డ్ ప్రోటెక్షన్ అధికారి వారి టీం సభ్యులతో ఖానాపూర్, కడెం మండలాల్లో విచారించారు. విచారణలో తల్లి అయిన ఆత్రం అనిత తన చిన్నమ్మ అయిన టెకాం రాధ, బెల్లాల్ గ్రామానికి చెందిన కొమ్ము గంగారం అతని భార్య భాగ్య సహాయంతో జగిత్యాల జిల్లా రంగాపేట గ్రామానికి లక్ష్మీరాజంకు బాబును అమ్మినట్లు విచారణలో తెలిందన్నారు. దీంతో 21 రోజుల బాబును స్వాధీనం చేసుకుని చైల్డ్ ప్రోటెక్షన్ వారికి అప్పగించినట్లు, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిప